TELTEL/2023/87917

# జనం వెలుగు

అనునిత్యం అక్షరసత్యం

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 02 | సంచిక : 213 | మంగళవారం 29 - 10 - 2024 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజిలు : 8 | వెల : 6/-

## నేడు నిజామాబాద్ లో బీసీ కమిషన్ బృందం ప్రజాభిప్రాయ సేకరణ

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

**జనం వెలుగు, నిజామాబాద్, అక్టోబర్ 28:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను సేకరించేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుల బృందం ఈ నెల 29న (మంగళవారం) నిజామాబాద్ కు విచ్చేస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం తెలిపారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలోని తెలంగాణ బీసీ కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిజామాబాద్ జిల్లాకు చెందిన వారు, మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు తమ అభిప్రాయాలను కమిషన్ కు తెలియజేయవచ్చని కలెక్టర్ సూచించారు. నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ తో పాటు ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కు నివేదించవచ్చని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు.

## రేషన్ కార్డులు మంజూరు లో జాప్యమేల!

### సంక్షేమ పథకాల కుదింపు కోసమే కాలయాపన

### అడ్వకేట్ జగన్ మోహన్, బీఎస్పీ నిర్మల్ జిల్లా ఇంచార్జీ



**జనం వెలుగు, నిర్మల్:–** ప్రజలకు రేషన్ కార్డులు మంజూరు చేయకుండ కాలయాపన చేస్తున్నారని, ప్రభుత్వ సాంక్షేమ ప్రథకాల కుదింపు కొరకే రేషన్ కార్డులు మంజూరు చేయడం లేదని జగన్ మోహన్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రములో మీడియాతో అడ్వకేట్ జగన్ మోహన్ మాట్లాడుతూ, కాంగ్రేస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, ఉపసంఘం,కమిటీలు అంటూ ప్రజలను మభ్య పెడుతున్నారని, రేషన్ కార్డ్ మంజురిలో ప్రభుత్వం కాలయాపన చేయడం సరైనది కాదని, ప్రభుత్వానికి ప్రజల సమస్యల పైన ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే రేషన్ కార్డుల నోటిఫికేషన్ జారీ చేయాలని జగన్ మోహన్ అన్నారు. ఎంతో మంది కొత్తగా పెళ్లయిన వారు,వలస వెళ్లిన వాళ్లు కొత్త రేషన్ కార్డుల కోసం చాలా మంది ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. అద్దె ఇంట్లో ఉన్నవారికి గృహజ్యోతి వర్తించడం లేదని,గ్యాస్ సబ్సిడీ మరియు ఇటీవల రైతు రుణమాఫీ అన్నింటికీ, కుటుంబం యూనిట్ రేషన్ కార్డు ఆధారం అంటూ కొర్రీలు పెట్టి, అనేకమందిని సంక్షేమ పథకాలకు దూరంగా ఉండేలా చేశారని ఆందోలన వ్యక్తం చేశారు, సంక్షేమ పథకాలను కుదింపు కోసం కొత్త రేషన్ కార్డులు అంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కూడా తొమ్మిది సంవత్సరాలు రేషన్ కార్డులు మంజూరుకై జాప్యం చేసి ప్రజల వ్యతిరేకతతో కే.సి.ఆర్ ప్రభుత్వం గాలిలో కొట్టుకొని పోయింది.కాంగ్రెస్ సర్కారు అదే దారిన వెళ్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తోంది అని విమర్శించారు. ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభిష్టం మేరకు రాష్ట్ర పరిపాలన సాగించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైన రేషన్ కార్డులు మంజూరుకై జాప్యం లేకుండా మంజూరు చేయాలని అన్నారు.ఏలాంటి ఆక్షేపణలు లేకుండా ప్రభుత్వం ప్రథకాలు ప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని, పథకాలు ఇవ్వకుంటే ప్రజల కోసం ప్రజలతో పోరాటం చేస్తామని అన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే



**జనం వెలుగు, ఆర్మూర్:–** ఆర్మూర్ నియోజక వర్గంలోని ఆలూరు, మాక్లూర్ మండలాలకు చెందిన 160 మంది లబ్ధిదారులకు మాక్లూర్ ఎంపిడివో కార్యాలయంలో సోమవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశాడు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడాడు. ఇప్పటివరకు, 3500 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగిందని, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులతో నిరుపేదలను ఆదుకుంటానని ఆయన అన్నాడు. నా నియోజకవర్గంలో ఎవరు కూడా, ఎక్కడ కూడా అధైర్యపడ వద్దని, ప్రతి ఒక్కరికి న్యాయం చేసేందుకు తాను కృషి చేస్తానని ఆయన అన్నాడు. ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్లను కట్టిస్తానని, కొత్త రేషన్ కార్డులను త్వరలోనే మంజూరు చేయిస్తానని ఆయన అన్నాడు. అంతేకాకుండా స్థానిక ఎన్నికలు రానున్నాయని, ఎలక్షన్లు రాగానే ఓట్ల బిచ్చగాళ్లు వస్తుంటారని, ప్రజలు జాగ్రత్తగా గమనించి, మంచి మంచి నాయకులను, మీ కోసం పనిచేసే నాయకులకు పట్టం కట్టాలని ఆయన హితవు పలికాడు. ఓడిపోయిన నాయకులు మాయ మాటలు చెప్పితే నమ్మొద్దని, ప్రజల లబ్ధి కొరకు ఎవరినైనా ఎదిరిస్తానని ఆయన తెలిపాడు. ఐలాపూర్ హాస్టల్ విద్యార్థుల బాధను అసెంబ్లీలో ప్రశ్నించి 49 లక్షలు మంజూరు చేయించానని, గల్ఫ్ బాధితుల గురించి గళ మెత్తానని, నియోజ కవర్గ అభివృద్ధే నా ధ్యేయమని, నియోజకవర్గ ప్రజల అభ్యున్నతే నా లక్ష్యమని ఆయన వివరించాడు.

## బాల్కొండలో సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు ప్రారంభం



**జనం వెలుగు, బాల్కొండ:–** మండల కేంద్రమైన బాల్కొండ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డి, సొసైటీ చైర్మన్ నాగులపల్లి సూరజ్ రెడ్డిలు వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని ఎట్టి పరిస్థితుల్లో దళారులకు అమ్మి మోసపోవద్దని వారన్నారు. రైతులందరూ 17 శాతం తేమతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకరావాలని, ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాపాస్ బుక్, బ్యాంకు అకౌంట్ తీసుకవచ్చి సెంటర్ నిర్వాహకులకు అందజేయాలని కోరారు. ఏ గ్రేడ్ వడ్లకు 2320 రుపాయలు, బి గ్రేడ్ వడ్లకు 2300 రుపాయల దర నిర్ణయించబడిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సోసైటి డైరెక్టర్ లు, విడిసి పెద్ద మనుసులు, కాంగ్రెసు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 65 ఫిర్యాదులు



**జనం వెలుగు, నిజామాబాద్, అక్టోబర్ 28:–** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


## విభిన్న సంస్కృతుల కలయికయే, ఏక్ భారత్, శ్రేష్ భారత్

### ఆర్మూర్ ఎంఎల్ఏ పైడి రాకేష్ రెడ్డి




**జనం వెలుగు, ఆర్మూర్:–** విభిన్న సంస్కృతుల కలయికయే ఏక్ భారత్, శ్రేష్ట్ భరత్ అని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నాడు. ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్ లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించాడు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, ప్రజల మధ్య నిశ్చితార్థాన్ని ప్రోత్సాహించడానికి దేశ ప్రధాని నరేంద్ర మోడి అక్టోబర్ 31ని రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా ఏక్ భారత్,శ్రేష్ట్ భారత్ కార్యక్రమాన్ని ప్రకటించాడు. విభిన్న సంస్కృతుల ప్రజల మధ్య భారత దేశం బలమైన ఐక్యత, సమగ్రతను భద్రపరచేందుకు గాను మానవ వనరుల, అభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల జత చేయడమైనదని ఆయన అన్నాడు. విభిన్న సంస్కృతులు, విభిన్న ఆచారాలు కలగిన దేశ ప్రజల మధ్య పరస్పర అవగాహన పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా దోహద పడతాయని ఆయన చెప్పాడు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం



**జనంవెలుగు, నందిపేట్:–** కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ పేరిట యేటా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఉపాకరా వేతనాలందిస్తోంది. గత కొద్ది సంవత్సరాలనుండి లక్కంపల్లి సాగర్ ఆధ్వర్యంలో నందిపేట్ జెడ్ పి హెచ్ ఎస్, తల్వేద జెడ్పిహెచ్ఎస్ పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ పరీక్ష రాసే విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి విద్యార్థులు వినియోగించుకోగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందిపేట్ జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయురాలు మంజుల, తల్వేద జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు మోహన్, సాయన్న, గంగాధర్, గోపాల్ , మమత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పీవీఆర్ బ్రిక్స్ అండ్ రియల్ ఎస్టేట్ ను ప్రారంభించిన వినయ్ రెడ్డి



**జనంవెలుగు, ఆర్మూర్:–** నిజామాబాద్ జిల్లా ఆర్మూరు పట్టణంలో పివిఆర్ బ్రిక్స్ అండ్ రియల్ ఎస్టేట్ నూతన కార్యాలయాన్ని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణరంగంలో సరికొత్త పుంతలు తొక్కుతూ ఆకర్షణనియమైనా బ్రిక్స్ మార్కెట్లోకి వస్తున్నాయని ఇవి వాడడం వల్ల భవనాలు మరింత పటిష్టంగా నిలబడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా పివిఆర్ బ్రిక్స్ అండ్ రియల్ ఎస్టేట్ యజమాని ఆర్మూర్ మున్సిపల్ కౌన్సిలర్ సాయి సోదరుడు భయావత్ ప్రవీణ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్ వన్నెల్ దేవి లావణ్య, అయ్యప్ప శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్సంజయ్ సింగ్ బబ్లు, పవన్, మాజీ వైస్ చైర్మన్లింగ గౌడ్, ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, కౌన్సిలర్లు రింగుల భూషణ్, శివ, వనం శేఖర్సాయం భాయ్, జిమ్మీ రవి, నదీమ్, టైసిన్,మోహిసిన్, మహమూద్ అలీ, ఆర్మూర్ పట్టణ యూత్ అధ్యక్షులు విజయ్,దింపు తదితరులు పాల్గొన్నారు.